రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com





బుధవారం | 22-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 652 పేజీలు: 2 వెల : రూ.7

# మహా ధీరా..

# దీర్ఘాయుష్మాన్ భవ..!



**✳ ఊరూరా జన నాయకుడు మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ✳ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు ✳ వెల్లువెత్తిన ప్రజాభిమానం ✳ పలుచోట్ల అన్నదానం ✳ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ**

**కందుకూరు, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు ఉలవపాడు , గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండల కేంద్రాల్లో అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేశారు. ప్రజల కోసం మహీధర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కందుకూరు పట్టణ ప్రజలకు దాహార్తి తీర్చిన అపర భగీరథుడనీ, ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, వారి నాయకత్వం ప్రజల పట్ల ఉన్న అంకితభావం నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పలువురు ఆయన సేవలను కొనియాడారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మానుగుంటకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు పోటీపడ్డారు. మానుగుంట మహీధర్ రెడ్డి ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.



వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రామాల మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, మాజీ సర్పంచులు బస్టాండ్ సెంటర్లో ఉన్న దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మహీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రానికి, నియోజకవర్గానికి మహీధర్ రెడ్డి నిస్వార్థంగా, నిజాయితీగా సేవలు అందించారని కొనియాడారు. అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహీధర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల



అధ్యక్షుడు కృష్ణ యాదవ్, కిషోర్, మాజీ సర్పంచులు గంగయ్య, వెంకటేశ్వర్లు, డేవిడ్, నాగేశ్వరరావు, నరసరాజు, వెంకట్ రెడ్డి, పి. నాగేశ్వరరావు, జి వెంకటేశ్వర్లు, హనుమా రెడ్డి, శ్రీనివాసులు, యల్లయ్య, రవీంద్ర, మెతుషుల పాల్గొన్నారు.

**లింగసముద్రం:** రాష్ట్ర మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పుట్టినరోజును మండల కేంద్రమైన లింగసముద్రంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో కేక్‌ను వైసిపి మండల మాజీ కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, మాజీ సర్పంచ్ వంటెల శ్రీనివాసులు, వైసిపి నాయకులు మాచేపల్లి మాల్యాద్రి, మేకనబోయిన శ్రీనివాసులు, చెంచురామయ్య, బక్క ముంతల ఓంకారం, కొండారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



**గుడ్లూరు:** మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన గుడ్లూరులో మానుగుంట అభిమానులు,





**ఉలవపాడు:** మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఉలవపాడులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహీధర్ రెడ్డి అభిమానులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉలవపాడు సామాజిక వైద్యశాలలో ఉన్న రోగులకు పాలు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహీధర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



ప్రకాశం



## మర్రిచెట్టులో పోషణ్ పక్వాడా

**ఉలవపాడు, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** 8వ పోషణ్ పక్వాడా కార్యక్రమం భాగంగా ఉలవపాడు మండలం కరేడు సెక్టార్లోని మర్రి చెట్టు సంఘం అంగన్వాడి కేంద్రంలో సీడీపీఓ మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ నాగలక్ష్మి మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల మెదడు అభివృద్ధి, గర్భిణీలు, బాలింతల పోషకాహారం, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, స్థానిక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు రక్తహీనత లేకుండా విటమిన్ సి మినరల్స్ పిండి పదార్థాలు, ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలియజేశారు. సాంప్రదాయ వంటలు తయారు చేసుకుని తినడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం వంటలు తీసుకోవాలని, వంటనూనె, చక్కెరలను తగ్గించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన జనగణన శిక్షణ




**లింగసముద్రం, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జన గణనకు సంబంధించి చివరిరోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. తహసిల్దార్ హనుమాయమ్మ మాట్లాడుతూ జన గణన చేసే సమయంలో ప్రజల నుండి పూర్తి వివరాలను తీసుకోవాలని, అసంపూర్తిగా సర్వే నిర్వహించకూడదని చెప్పారు. తీసుకున్న వివరాలను ఎప్పటికప్పుడు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. ట్రైనింగ్‌లో తెలుసుకున్న వివరాలను పూర్తిగా ఫీల్డ్‌లో సర్వే జరిగే సమయంలో ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు శ్రీనివాస్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, ట్రైనర్లు ప్రదీప్ రాజు, రసూల్, ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు

## జనగణన శిక్షణ తరగతులు నిర్వహణ

**ఉలవపాడు, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** మండల కేంద్రంలోని స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ నందు జనగణన 2027లో భాగంగా మూడవ బ్యాచ్ శిక్షణా తరగతులకు సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ అయిన తహశీల్దారు ఏవి రవి కిరణ్ హాజరై నియమించిన ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్ లు ప్రస్తుతం ఫేస్ వన్ లో భాగంగా ఇండ్ల గణన జరుగుతుంది. వారికి కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేసి ఖచ్చితమైన వివరములు సేకరించి ప్రగతి ప్రణాళికలు రూపొందించడంలో భాగస్వాములు కావాలన్నారు. షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలని, స్వీయ గణన అందరూ తప్పనిసరిగా చేసేలా చూడాలన్నారు. ఫీల్డ్ ట్రైనర్స్ పున్నేపల్లి శ్రీనివాసులు, షేక్ బాజ్జీ, ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్లకు సెన్సస్ అవశ్యకత, హెచ్ఎల్ఓ యాప్‌లో ఏ విధంగా వివరములు పొందుపరచాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ పుష్పలత పాల్గొన్నారు.





### నేరాలు నియంత్రణే లక్ష్యంగా..

# ఆపరేషన్ వజ్రప్రహార్

- గంజాయి విక్రయించినా, తాగినా సమాచారమివ్వండి
- కందుకూరు డీఎస్పీ బాలసుబ్రమణ్యం
- 36 వాహనాలు స్వాధీనం
- డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో ర్యాలీ

**వలేటివారిపాలెం, ఏప్రిల్21(జాతీయ వార్త):** మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో వలేటివారిపాలెం గ్రామంలోని ఎస్సీ , బిసి కాలనీలో ఆపరేషన్ వజ్రా ప్రహార్ కార్యక్రమంలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, కందుకూరి సిఐ అన్వర్ బాషా, వలేటివారిపాలెం ఎస్ఐ మరిది నాయుడు, లింగసముద్రం ఎస్సై రాంబాబు కందుకూరు టౌన్ ఎస్ఐ నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణతో పాటు 42 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఇళ్లు, దుకాణాలు తనిఖీలు చేశారు సరైన పత్రాలు లేని 36 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు, శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, వ్యాపారులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గంజాయిని పారదోలుదాం – – డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. డీఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.

## ముస్తాబైన దత్తాత్రేయ స్వామి దేవాలయం



**లింగసముద్రం, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** మొగిలిచర్లలో అత్యంత వైభవంగా జరుగనున్న దత్తాత్రేయ స్వామి ఆరాధన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దత్తాత్రేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని నిర్వాహకులు తెలిపారు. 41 రోజుల పాటు దత్తాత్రేయ స్వామి మాల దీక్షను స్వీకరించిన కాలం మంగళవారం ముగిసింది. అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో 41 రోజులు పాటు దీక్ష చేపట్టిన భక్తులు మంగళవారం మొగిలిచర్ల గ్రామంలో నుండి పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా దత్తాత్రేయ స్వామి దేవాలయం వరకు వచ్చారు. ఆరాధన సందర్భంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, ఉచితంగా మజ్జిగ మంచినీటి సరఫరా వంటివి దాతలు సహకారంతో ఏర్పాటు చేశారు.

## చలివేంద్రం ప్రారంభం




**లింగసముద్రం, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి దేవాలయం దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు, దత్తాత్రేయ స్వామి దీక్షను స్వీకరించిన స్వాములుకి మంచినీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ చెప్పారు. వేసవి కాలంలో ఎండలు విపరీతంగా ఉండడంతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకూడదని, నిత్యం చల్లటి మంచినీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

## కొలిక్కివచ్చిన గవిటిరాయి సమస్య



**లింగసముద్రం, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** వారం రోజుల నుండి రెండు వర్గాల మధ్య వివాదాస్పదంగా ఉన్న గవిటి రాయి సమస్య కొలిక్కి వచ్చింది. లింగసముద్రం పంచాయతీలోని వాకమల్ల వారి గ్రామస్తులు జంపాల వారి పాలెం ఎస్సీ కాలనీ వాసులు మధ్య జరుగుతున్న గవిటి రాయి సమస్య గురించి అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపిన ఏకాభిప్రాయం కుదరక వాయిదా పడుతూ వస్తుంది. మంగళవారం సాయంత్రం మరోసారి తహసిల్దార్ హనుమాయమ్మ, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, లింగసముద్రం ఎస్సై రాంబాబు, రెవెన్యూ, పోలీస్ అధికారులు గవిటిరాయి సమస్య గురించి రెండు వర్గాల పెద్దలతో చర్చలు జరిపారు. సోమవారం చర్చలో ఏకాభిప్రాయం రాకపోవడంతో సిద్ధాంతిని పిలిపించాలని అధికారులు సూచించడంతో వాకమల్ల వారిపాలెం గ్రామస్తులు సిద్ధాంతిని పిలిపించారు. ఆయన సమక్షంలో రెండు వర్గాల పెద్దలతో అధికారులు చర్చలు జరిపారు. దీంతో సిద్ధాంతి చెప్పిన మార్పులతో, రెండు వర్గాల వారీ అనుమానాలను నివృత్తి చేయడంతో రెండు వర్గాల వారు అంగీకరించడంతో సమస్య పరిష్కారమైనట్లు అధికారులు తెలిపారు.

## రవీంద్రనాథ్ గృహప్రవేశ వేడుకకు ప్రముఖులు



**కందుకూరు, ఏప్రిల్ 21 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సోదరుడు దివి రవీంద్రనాథ్ గృహప్రవేశ వేడుక మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రూరల్ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546